**విలేకరులు కావలెను**

మెదక్ టుడే తెలుగు దినపత్రిక, జ్వాల తెలుగు న్యూస్ చానల్‌లో పనిచేయుటకు, తెలంగాణ, ఏపీలో నియోజకవర్గ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను

వివరాలకు సంప్రదించండి

సి.హెచ్ శివ కుమార్
9494117870,
9553335493

RNI NO,TELTEL/2023/88524

# మెదక్ టుడే

తెలుగు దినపత్రిక MEDAK TODAY

శుక్రవారం, నవంబర్ 22 2024 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 46



## తెలంగాణ పర్యటనకు విచ్చేసిన రాష్ట్రపతికి ఘన స్వాగతం...

**హైదరాబాద్,21:** రెండు రోజుల పర్యటన నిమిత్తం హైదరాబాద్‌కు విచ్చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్మ కి బేగంపేట విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క స్వాగతం పలికారు. నగర మేయర్ శ్రీమతి విజయలక్ష్మి గద్వాల, ప్రభుత్వ సలహాదారు (ప్రొటొకాల్) శ్రీ హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ శ్రీ జితేందర్, త్రివిధ దళాలకు చెందిన అధికారులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు రాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## మూసీ పునరుజ్జీవం నుంచి

# వెనక్కి తగ్గం

**• ఎన్ని శక్తులు అడ్డుపడినా పూర్తి చేస్తాం • హైదరాబాద్‌ను ప్రపంచస్థాయికి తీసుకు వెళతాం • ఎక్స్ వేదికగా స్పష్టం చేసిన సిఎం రేవంత్**



**హైదరాబాద్,నవంబర్21 :** మూసీ నదిని ప్రక్షాళన చేసి హైదరా బాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తుం దని, ఎన్ని శక్తులు అడ్డుపడినా పక్రియ పూర్తి చేసే బాధ్యతను కాంగ్రెస్ ప్రభత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.'నదుల వెంట నాగరికత వర్ధిల్లాలి..నదులను కబళిస్తే.. మనిషి మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. ప్రజా ఆరోగ్యం పటిష్ఠ ఆర్థికం పర్యావరణ కోణాల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చెందాల్సిన హైదరాబాద్‌కు మూసీ ఒక వరం కావాలి. కానీ, శాపంగా మిగిలిపోకూడదు. మూసీ ప్రక్షాళన చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పం. ఈ తరానికే కాదు.. తరతరాలకు మేలు చేసే నిర్ణయం. ఈ నిర్ణయానికి అండగా నిలవాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఎక్స్‌లో

వివరాలు 2లో



## ఆదానీని తక్షణమే అరెస్ట్ చేయాలి

**• సెబీ చీఫ్ మాధభి పురీ బచ్‌పైనా విచారణ జరిపించాలి • ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్**

**న్యూఢిల్లీ,నవంబర్21:** లంచం ఆరోపణలపై అమెరికాలో కేసు నమోదైన అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీని తక్షణమే అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. సెబీ చీఫ్ మాధభి పురీ బచ్‌పైనా విచారణ జరిపించాలన్నారు. ఈ మేరకు గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్‌తో కలిసి

వివరాలు 2లో

## అదానీతో అనుబంధం

# దేశానికే అవమానం

**• అగ్రరాజ్యం అమెరికానే మోసం చేయాలని చూసిన ఘనుడు • భారత ప్రభుత్వ అధికారులకు లంచం ఇవ్వజూపిన మోసగాడు • అదానీతో కాంగ్రెస్, బీజేపీ అనుబంధం దేశానికి అవమానం • రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు బేరమెంత? • మూసీలో అదానీ వాటా ఎంతో చెప్పండి • తెలంగాణలో పెట్టుబడుల అనుమతులు ఎలా ఇచ్చారు? • తక్షణం అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేయాలి • అదానీతో చేసుకున్న చీకటి ఒప్పందాలు అన్నీ బయట పెట్టాలి • తెలంగాణలో ఆస్తులను కొల్లగొట్టే మీ కుయుక్తులు • అందులో మీ భడే భాయ్ వాటా ఎంత ? • మీ అదానీ భాయ్ వాటా ఎంత? • మీ హైకమాండ్ వాటా ఎంత?.. రేవంత్ రెడ్డి • బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు • పిల్లలు పిట్టల్లా రాలుతుంటే దిద్దుబాటు చర్యలేవి? • విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం అందించలేని రేవంత్.. • మహిళలను కోటీశ్వరులను చేస్తాడట • వేదికల మీదికెక్కి పిట్టలదొర మాటలు • సీఎం రేవంత్‌పై కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు**



**హైదరాబాద్,నవంబర్21 :** అదానీ గ్రూప్స్ అధినేత గౌతమ్ అదానీపై యూఎస్ అభియోగాలు నమోదయ్యాయి. కంపెనీ అధికారులకు లంచాలు ఇవ్వజూపడంతోపాటు ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధుల సమీకరణకు పాల్పడినట్లుగా న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆరోపించారు.దానీ గ్రూప్స్ అధినేత గౌతమ్ అదానీపై యూఎస్ అభియోగాలు నమోదయ్యాయి. కంపెనీ అధికారులకు లంచాలు ఇవ్వజూపడంతోపాటు ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధుల సమీకరణకు పాల్పడినట్లుగా న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆరోపించారు.

వివరాలు 2లో



## ఆడబిడ్డకో న్యాయం.. ఆదానీకో న్యాయమా..?


**• మోడీని విమర్శిస్తూ...**

**ఎమ్మెల్సీ కవిత సంచలన ట్వీట్**

**హైదరాబాద్,నవంబర్21 :** అదానీ వ్యవహారంపై బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవిత సంచలన ట్వీట్ చేశారు. బీజేపీ, ప్రధాని మోదీపై కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. జైలు నుంచి విడుదల అయ్యాక తొలిసారి కవిత రాజకీయ వ్యాఖ్యలు చేశారు. ఎన్నిసార్లు ఎన్ని ఆరోపణలు వచ్చినా ప్రధాని అదానీ వైపేనా..? అని కవిత ప్రశ్నించారు.అఖండ భారతంలో అదానికో న్యాయం.. ఆడబిడ్డకో న్యాయమా అని ప్రశ్నించారు. ఆధారాలు లేకున్నా ఆడబిడ్డను కాబట్టి అరెస్ట్ చేయడం ఈజీ. ఆధారాలు ఉన్నా అదానీని అరెస్ట్ చేయడం మాత్రం కష్టమా అని కవిత ప్రధానిని ప్రశ్నించారు. ఎన్ని సార్లు ఆరోపణలు వచ్చినా ప్రధాని అదానీ వైపేనా అని సూటిగా ప్రశ్నించారు కవిత.

## 25న బిఆర్ఎస్ గిరిజన రైతు ధర్నా

**అనుమతించిన రాష్ట్ర హైకోర్టు**




**హైదరాబాద్,నవంబర్21 :** మానుకోటలో నిర్వహించ తల పెట్టిన బీఆర్ఎస్ గిరిజన రైతు ధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నెల 25వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ధర్నా చేసుకునేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. వెయ్యి మంది రైతులతో ధర్నాకు అనుమతి లభించింది. అయితే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గిరిజన రైతు ధర్నా వాస్తవానికి గురువారం చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. కానీ పోలీసులు అనుమతించలేదు. దీంతో గిరిజన రైతు ధర్నాకు అనుమతి ఇవ్వాలని బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. ధర్నాకు అనుమతి ఇవ్వకపోగా.. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో అన్ని వీధుల్లో జిల్లా ఎస్పీ సుదీర్ రామనాథ్ కేకన్ ఆధ్వర్యంలో పోలీసుల బలగాలు కవాతు నిర్వహించాయి. ప్రజా పాలనలో కనీసం ధర్నా చేయడానికి కూడా

వివరాలు 2లో

## ఇది మీ ప్రభుత్వం..

**• కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం**
**• గత ప్రభుత్వానిది ఎప్పుడూ గడీల పాలన**
**• డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**హైదరాబాద్,నవంబర్21 :** ప్రజా ప్రభుత్వం ప్రజలతో మమేకం అవుతూ ప్రజల సమస్యలు తెలుసుంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అందుకోసమే ముఖాముఖీ కార్యక్రమం కి వచ్చామని తెలిపారు. ప్రలజావాణితో పాటు.. పార్టీ భావజాలం నమ్మి.. ఓటేసిన ప్రజల అభిప్రాయాలను, ఇబ్బందులను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం తీసుకువచ్చామని చెప్పారు. గత ప్రభుత్వం ఎప్పుడూ గడీల మధ్య ఉండి పాలన చేసిందని విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందని అన్నారు. విద్య, వైద్యం మీద ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తోందని చెప్పారు. పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలు 40 శాతం పెంచి అందిస్తున్నామని వెల్లడించారు.

వివరాలు 2లో



## 'బాబ్రీ తీర్పుతో ముస్లిం ప్రార్థనా స్థలాలు లక్ష్యంగా మారాయి

**- అసదుద్దీన్ సంచలన వ్యాఖ్యలు**



2లో



## నటుడు నాగార్జునపై వ్యాఖ్యల కేసు

**• కౌంటర్ దాఖలు చేసిన మంత్రి కొండా సురేఖ**

2లో

## ఆదానీని తక్షణమే అరెస్ట్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడారు. ఈసందర్భంగా ప్రధాని మోదీపై మరోసారి విమర్శలు ఎక్కుపెట్టారు. అమెరికా, భారత చట్టాలను అదానీ ఉల్లంఘించారనే విషయంపై ఇప్పుడు స్పష్టత వచ్చిందని రాహుల్ గాంధీ అన్నారు. మోదీ, అదానీల బంధం భారత్‌లో ఉన్నంత వరకే సురక్షితమన్నారు. తాజా ఆరోపణలపై తక్షణమే జేపీసీతో విచారణ జరిపించాలన్నారు. శీతకాల సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతామన్నారు.తన అవినీతి ద్వారా దేశ ఆస్తుల న్నీ అదానీ కొల్లగొట్టారని ఆరోపించారు. ఆయనను వెంటనే అరెస్ట్ చేసి విచారిస్తే విషయాలన్నీ బయట పడతాయని అన్నారు. ఆయనను రక్షిస్తున్న సెబీ చీఫ్‌ను ఆ పదవి నుంచి తొలగించి ఆమె పైనా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. లంచం ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా సంబంధం లేకుండా విచారణ జరిపించాలని రాహుల్ గాంధీ కోరారు. 'అదానీ అరెస్టు కాదని, ఆయనపై విచారణ జరగదని నేను గ్యారంటీ ఇస్తాను. ఎందుకంటే ఆయన్ను మోదీ కాపాడుతున్నారు' అని రాహుల్ గాంధీ ఆరోపించారు.

## 25న బిఆర్‌ఎస్ గిరిజన రైతు ధర్నా

(మొదటి పేజీ తరువాయి)

భగ్గుమన్నది. ఇలాంటి ధోరణులు ప్రజాస్వామ్యానికి మంచివి కాదని ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో ధర్నా కోసం హైకోర్టును బిఆర్‌ఎస్ ఆశ్రయించింది.

## ఇది మీ ప్రభుత్వం..

(మొదటి పేజీ తరువాయి)

అనేక పథకాలతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం రాగానే TGPSC% ప్రక్షాళన చేసి 50వేల ఉద్యోగాలు భర్తీ చేశామ న్నారు. పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు సరిగ్గా నిర్వహించాలేక గాలికి వదిలేశారని విమర్శించారు. BRS కుటిల ప్రయత్నా లను తట్టుకొని ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ.. ఆ వడ్డీని ప్రభుత్వం కట్టనుందని చెప్పారు. మహిళా సంఘాలతో వెయ్యి మెగా ఓల్ట్ ల విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందం చేసుకున్నా మన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని స్పష్టం చేశారు. 60 ITIలను అడ్వాన్స్ టెక్నాలజీ తో ముందుకు వెళ్లేలా ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని చెప్పారు. ఇది పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వమని, కుల గణన చారిత్రాత్మక విజయమని అన్నారు. దేశానికి తెలంగాణ మోడల్ గా కుల గణన నడుస్తుందని తెలిపారు. కుల గణనను అడ్డుకోవాలని దోపిడీ దారులు ప్రయత్నం చేస్తు న్నారని,వనరులుప్రజలకుసమానంచేస్తామనిహామీ ఇచ్చారు.

## లగచర్ల ఘటనలో పోలీసులు కోర్టు ధిక్కరణ

- హైకోర్టులో పిటిషన్ వేసిన పట్నం నరేందర్ రెడ్డి భార్య




/హైదరాబాద్,నవంబర్21 : లగచర్ల ఘటనలో పోలీసులపై హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా తన భర్త పట్నం నరేందర్ రెడ్డి అరెస్టు జరిగిందని పట్నం శృతి హైకోర్టులో పిటిషన్ ధాఖలు చేశారు. పోలీసులపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఒక వ్యక్తిని అరెస్టు చేసే సమయంలో అనుసరించాల్సిన నిబంధనలు పాటించలేదని పిటిషనర్ పేర్కొన్నారు. డీ.కే బసు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పిటిషన్‌లో శృతి పేర్కొన్నారు. ప్రతివాదులుగా ఐజీ వి.సత్యనారాయణ, వికారాబాద్ ఎస్పీ కె. నారాయణరెడ్డి, బొమ్మరాస్పేట ఇన్స్పెక్టర్ శ్రీధర్‌రెడ్డి, ఎస్సై మహమ్మద్ అబ్దుల్ రవూఫ్ పిటిషనర్ చేర్చారు. ప్రతివాదులుగా ఉన్న పోలీసులపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలంటూ పట్నం శృతి కోరారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు శుక్రవారం విచారించే అవకాశం కనిపిస్తోంది.

### ఎన్నికల హామీలను విస్మరించిన రేవంత్

లగచర్ల ఘటనపై సిపిఎం విమర్శలు

హైదరాబాద్,నవంబర్21: రాష్ట్రంలో ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ పునరుద్ధరించడమే నా 7వ గ్యారంటీ అని రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు చెప్పాడు. నేడు అధికారం చేపట్టాక మాట మార్చాడని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. గురువారం తమ్మినేని ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా లగచర్లలో వామపక్ష నేతలు పర్యటించారు.

## మూసీ పునరుజ్జీవం నుంచి వెనక్కి తగ్గం

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్ ఓ పోస్ట్ చేశారు. కాగా.. మూసీ పరీవాహక ప్రాంతం మురికి కూపంగా మారి.. హైదరాబాదీలకు విష వాయువులు అందిస్తుందని, దుర్భరంగా మారిన వారి జీవన విధానం మార్చేందుకు మూసీని ప్రక్షాళన చేసి, పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మూసీ వెంట నరకం అనుభవిస్తోన్న పేదవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. రాబో యే రోజుల్లో యాదవులకు అత్యధికంగా సీట్లు ఇస్తామని, కార్పొ రేటర్లు, ఎమ్మెల్యే, ఎంపీ, ప్రజాప్రతినిధులుగా అవకాశాలు పెంచి నాయకులుగా తీర్చిదిద్దే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును అడ్డుకోవాలని చూసేవారు కుక్కచావు చస్తారని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. బుల్డోజర్లు ఎక్కించి అయినా ప్రాజెక్టును చేపట్టి తీరతామని ప్రకటించారు. మూసీ కాలుష్యం వల్ల ఆ నది పరీవాహక ప్రాంత ప్రజలు అణుబాంబుతో కలిగే ప్రమాదం కంటే ఎక్కువ దుష్పరిణామాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. వరంగా ఉండాల్సిన మూసీ.. శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ పునరుజ్జీవంతోనే వారికి ఆ సమస్య నుంచి విముక్తి కలుగుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గంగా, సబర్మతి నదులను రూ.40 వేల కోట్లతో సుందరీకరణ చేసుకుంటే, తాను తెలంగాణ ముఖ్యమంత్రిగా మూసీ పునరుజ్జీవం చేయొద్దా? అని ప్రశ్నించారు. ప్రధాని చేసిన పనిని మెచ్చుకుంటూ.. మూసీ ప్రక్షాళనపై నకిలీ బీజేపీ నేతలు అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. కమీషన్ల కోస మే మూసీ ప్రాజెక్టు చేపట్టానని బీఆర్‌ఎస్ అంటోం దని, ఈ మూ సీ ప్రక్షాళన చేయకపోతే తన జన్మ దండగ అని భావో ద్వేగా నికి లోనయ్యారు. 'రూ.1.50 లక్షల కోట్లతో మూసీ ప్రక్షాళన చేప ట్టి.. రూ.25 వేల కోట్లు దోచుకునే ప్రయత్నం చేస్తున్నామం టున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అదానీతో అనుబంధం దేశానికే అవమానం

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆసక్తికర ట్వీట్ చేశారు. అగ్రరాజ్యం అమెరికానే మోసం చేయాలని చూసిన ఘనుడు.. భారత ప్రభుత్వ అధికారులకు లంచం ఇవ్వజూపిన మోసగాడని విమర్శించారు. అదానీతో కాంగ్రెస్, బీజేపీ అనుబంధం దేశానికి అవమానం, అరిష్టమన్నారు. రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం ఎంత ఇవ్వజూపిండో, మూసీలో అదానీ వాటా ఎంతో అంటూ ప్రశ్నించారు. ఇలాంటి మోసగాడికి.. దగాకోరుకా.. తెలంగాణలో పెట్టుబడుల అనుమతులు ఎలా ఇచ్చారంటూ మండిపడ్డారు. తక్షణం అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేయాలని.. అదానీతో చేసుకున్న చీకటి ఒప్పందాలు అన్నీ బయట పెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఆస్తులను కొల్లగొట్టే మీ కుయుక్తులలో మీ భడే భాయ్ వాటాఎంత ? మీ అదానీ భాయ్ వాటా ఎంత? మీ హైకమాండ్ వాటా ఎంత? అంటూ కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా నిలదీశారు.గౌతమ్ అదానీ, ఆయన బంధువు సాగర్‌తో పాటు మరో ఏడుగురిపై అభియోగాలు నమోదయ్యాయి. అదానీ, అనుబంధ సంస్థలు 20 సంవత్సరాల్లో రెండు బిలియన్ డాలర్ల లాభం పొం సోలార్ పవర్ ప్లాంట్ ఒప్పందాలను పొందేందుకు భారత ప్రభుత్వ అధికారులకు 265 మిలియన్ డాలర్ల లంచాలు ఇవ్వ జూపినట్లుగా ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. అమెరికాతో పాటు ఇంటర్‌నేషనల్ ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధులను సమీకరించేందుకు కంపెనీ ప్రయత్నించారని అభియోగాలు మోపారు.అదానీ గ్రీన్ ఎనర్జీలో అక్రమ మార్గాల ద్వారా కంపెనీ మూడు బిలియన్ డాలర్లకుపైగా రుణాలు, బాండ్లను సేకరించినట్లుగా న్యూయార్క్ ప్రాసిక్యూటర్లు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ మరో సివిల్ కేసు నమోదు చేసింది. యూఎస్ సెక్యూరిటీ చట్టాలను ఉల్లంఘించి అదానీ గ్రీన్ ఎనర్జీ అమెరికా ఇన్వెస్టర్ల నుంచి 175 మిలియన్ డాలర్లకుపైగా సేకరించినట్లుగా ఆరోపించింది. ఈ వ్యవహారంపై దర్యాప్తు జరిపి జరిమానాతో పాటు కంపెనీపై ఆంక్షలు విధించాలని రెగ్యులేటర్ కోరింది. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం అందించలేని రేవంత్.. మహిళలను కోటీశ్వరులను చేస్తాడట అంటూ మండిపడ్డారు. రోజుకో గురుకుల పాఠశాలలో ఆహారం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నడూ లేనిది గురుకుల పాఠశాల్లో ఇప్పటి వరకు 40 మందికి పైగా విద్యార్థులు మరణించారని చెప్పారు. పిల్లలు పిట్టల్లా రాలుతుంటే దిద్దుబాటు చర్యలు తీసుకోకుండా వేదికల మీదికెక్కి పిట్టలదొర మాటలు చెబుతున్నాడని విమర్శించారు. తల్లికి బువ్వ పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయించాడట అని ఎద్దేవా చేశారు. దవాఖానల్లో విద్యార్థులు, చెరసాలలో రైతన్నలు, ఆందోళనలో నిరుద్యోగులు.. జాగో తెలంగాణ అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## బాబ్రీ తీర్పుతో ముస్లిం ప్రార్థనా స్థలాలు లక్ష్యంగా మారాయి


- అసదుద్దీన్ సంచలన వ్యాఖ్యలు



/హైదరాబాద్,నవంబర్21 : సంచలన వ్యాఖ్యలు, ఆరోపణలతో నిత్యం వార్తల్లో నిలిచే ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. బాబ్రీ మసీద్ తీర్పుతో ముస్లిం ప్రార్థన మందిరాలు కొందరికి లక్ష్యంగా మారాయంటూ ఆయన ధ్వజమెత్తారు. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు..ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. మొన్నటికి మొన్న తిరుమల వ్యవహారంపై తీవ్రంగా వ్యవహరించిన అసదుద్దీన్ తాజాగా ఉత్తరప్రదేశ్ సంభాల్‌లోని చందౌసికి చెందిన షాహీ జామా మసీదు కేసుకు సంబంధించి ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. బాబ్రీ మసీదు తీర్పు భారతదేశంలోని ముస్లిం ప్రార్థనా స్థలాలను లక్ష్యంగా చేసుకునేందుకు కొందరిని ప్రోత్సహిస్తుందని చెప్పుకొచ్చారు.ఈ విషయమై ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేస్తూ.. 'మసీదును నిర్మించడానికి ఆలయాన్ని కూల్చివేశారంటూ పిటిషన్ వేసిన మూడు గంట్లోనే ప్రాథమిక సర్వేకు సివిల్ జడ్జి ఆదేశించారు. పిటిషన్ వేసిన లాయర్ యూపీ ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సెల్‌గా ఉన్నారు. పిటిషన్ వేసిన రోజు సర్వే నిర్వహించారు. బాబ్రీ విషయంలో కూడా ఇలాగే వ్యవహరించారు. అవతలి వారి వాదన కూడా వినకుండానే కోర్టు ఆదేశాలిచ్చిన గంటలోపే బాబ్రీ తాళాలు తెరిచారంటూ' అసదుద్దీన్ రాసుకొచ్చారు. ఇంతటి వేగాన్ని సాధారణ కేసుల్లో ఎందుకు చూపించరంటూ అసదుద్దీ ప్రశ్నించారు. కోర్టులు ఇలా ఆదేశాలను ఇస్తూ పోతుంటే ప్రార్థనా స్థలాల చట్టం కేవలం చిత్తు కాగితంతో సమానమవుతుంది. ఇలాంటి వ్యాజ్యాలను వెంటనే కోర్టులకు చేరకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ చట్టాన్ని తీసుకొచ్చారని అసదుద్దీన్ గుర్తు చేశారు. వందల ఏళ్ల నుంచి ప్రార్థనల కోసం ఉపయోగిస్తున్న మసీదులపై.. మతపరమైన ప్రేరేతి వ్యాజ్యాలు వేస్తున్నారన్నారు. న్యాయస్థానాలు వీటిని మొదట్లోనే తుంచి వేయాలని అసదుద్దీన్ డిమాండ్ చేశారు.ఇదిలా ఉంటే.. షాహీ జామా మసీదును సర్వే చేయాలని మంగళవారం కోర్టు ఆదేశించింది. 1526లో అక్కడ ఉన్న ఆలయాన్ని కూల్చివేసి మసీదు నిర్మించారని మహంత్ దాఖలు చేసిన పిటిషన్ నేపథ్యంలో కోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. మసీదును నిర్మించేందుకు ఆలయాన్ని కూల్చివేశారా లేదా అని తెలుసుకోవడానికి మసీదు స్థలంలో ప్రాథమిక సర్వే నిర్వహించాలని కమిషనర్‌గా నియమించిన రమేష్ చంద్ రాఘవ్‌ను సివిల్ జడ్జి ఆదిత్య సింగ్ ఆదేశించారు. నవంబర్ 29వ తేదీలోగా సర్వే నివేదిక ఇవ్వాలని కోర్టు ఆదేశించింది.

## పోలీస్ ఉద్యోగం అంటే టెస్ట్ క్రికెట్ మ్యాచ్ లాంటిది

- పోలీసులు తాగుడుకు దూరంగా ఉండండి
- లంచాలకు మరిగితే అంతే సంగతులు
- ఎప్పుడూ ఫిట్‌గా ఉండేలా చూసుకోవాలి
- పోలీసులకు కీలక సూచనలు చేసిన కమిషనర్ సివి ఆనంద్




హైదరాబాద్,నవంబర్21 : పోలీసులు తాగుడుకు దూరంగా ఉండాలని సీపీ సీవీ ఆనంద్ విజ్ఞప్తి చేశారు. యువ పోలీసులు ఫిజికల్ ఫిట్‌నెస్‌గా ఉండాలని.. దేనికి ఏ వ్యసనానికి కూడా లొంగకూడదని.. బానిస కాకూడదని తెలిపారు. 'నా 33 ఏళ్ల పోలీస్ సర్వీస్‌లో 75 కేజీల మధ్యలో ఉన్నాను. నేను చాలా ఫిట్‌గా ఉన్నాను. 30 ఏళ్ల క్రితం నా ఐపీఎస్ పాసింగ్ అవుట్ పరేడ్‌లో వేసుకున్న పోలీస్ డ్రెస్ ఇప్పుడు కూడా వేసుకోగలను. మీరు శిక్షణ పొందిన పేట్లబురుజు ఆర్మ్ రిజర్వ్ ఇన్చార్జ్ డీసీపీ దక్షిణామూర్తిని చూడండి ఎంత ఫిట్‌గా ఉన్నారో. ఫిట్‌గా ఉన్న వారిని ఆదర్శంగా తీసుకోండి అని సూచించారు.. పోలీసుల జీతాల విషయంలో ప్రభుత్వం ఎక్కువగా పెంచదు. పోలీసులు అవినీతికి పాల్పడకూడదు. ఐపీఎస్ లాంటి ఉద్యోగంలో కూడా జీతాలు అంతంత మాత్రమే. పోలీస్ శాఖలో మెల్లమెల్లగా జీతాలు పెరుగుతూనే ఉంటాయి. పోలీస్ ఉద్యోగం అంటే టెస్ట్ క్రికెట్ మ్యాచ్ లాంటిది. ఒక పరిస్థితిలో నేను కూడా రాజీనామా చేసి వెళ్ళలనుకున్నా. శిక్షణ తీసుకున్నవారు మీ సేవల ద్వారా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురండి' అంటూ సీపీ ఆనంద్ పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 8,047 మంది పోలీస్ కానిస్టేబుల్స్ శిక్షణ పొందారని.. ఇందులో 4,100 సివిల్, 3,685 మంది ఏఆర్ 2,028 కమ్యూనికేషన్స్, 18 మంది పోలీస్ ట్రాన్స్ పోర్ట్ ఉన్నారని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఇందులో నుంచి హైదరాబాద్ పోలీస్ శాఖకు 1,128 మందిని ట్రైనింగ్ కోసం కేటాయించినట్లు చెప్పారు. ఇప్పుడు 747 మంది దీక్షత్ పాసింగ్ అవుట్ పరేడ్ చేశారన్నారు. 3,081 మంది మహిళల కానిస్టేబుల్స్ పోలీస్ శిక్షణ పొందారన్నారు. 1992లో తాను ఐపీఎస్ శిక్షణ పొందాను పాసింగ్ అవుట్ పరేడ్ జరిగింది. అప్పుడు 80 మంది ట్రైనీ ఐపీఎస్‌లు పాల్గొన్నాం. వర్షం పడుతున్నా పరేడ్ పూర్తి చేశాం' అంటూ ఆనాటి విషయాలను గుర్తుచేశారు సీపీ. శిక్షణ పొంది పోలీస్ శాఖలో 35 ఏళ్లు గడపబోతున్నారని... శిక్షణ పొందిన వారు అకుంఠిత దీక్షతో పని చేయాలని సూచించారు. పోలీసులు రాజ్యాంగానికి విధేయత చూపాలన్నారు. పోలీసులు నిజాయితీగా, న్యాయంగా పనిచేయాలని తెలిపారు. ప్రజల మాన, ప్రాణాలు కాపాడడంలో కర్తవ్యం నెరవేర్చాలని స్పష్టం చేశారు. పోలీస్ డ్యూటీ అంటే ఒత్తిడితో కూడుకున్నదని ఆయన తెలిపారు.అలాగే పోలీసులకు సీపీ ముఖ్య సూచన చేశారు. కాగా.. తెలంగాణా పోలీస్ అకాడమిలో కానిస్టేబుల్స్ నాలుగవ పాసింగ్ ఔట్ పరేడ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీజీపీ జితేందర్, పోలీసులు ఉన్నతాధికారులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏఆర్, సివిల్, ఎస్ఏఆర్‌సీపీఎల్, ఐటీ, సీఎస్‌పీటీఓ విభాగాలకు చెందిన 8,047 మంది స్టైపెండరీ ట్రైనీ కానిస్టేబుల్స్ శిక్షణ విజయవంతమైంది. ఫిబ్రవరి21, 2024లో స్టైపెండరీ ట్రైనీ కానిస్టేబుల్స్ శిక్షణ మొదలైంది. రాష్ట్రంలో మొత్తం 19 ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌లో శిక్షణ జరిగింది. కానిస్టేబుల్ శిక్షణ పొందిన వారిలో 5709 పురుషులు, 2338 మహిళ అభ్యర్థులు ఉన్నారు. ట్రైనీ కానిస్టేబుల్స్‌కు సమగ్రంగా అన్ని అంశాలపై శిక్షణ పూర్తి అయ్యింది. సివిల్, క్రిమినల్, సైబర్ కేసులు, ఎన్‌డీపీఎస్ యాక్ట్, క్రైమ్, సెల్ఫ్ డిఫెన్స్ ఇలా చాలా అంశాలపై ట్రైనింగ్ జరిగింది.

## నటుడు నాగార్జునపై వ్యాఖ్యల కేసు

- కౌంటర్ దాఖలుచేసిన మంత్రి కొండా సురేఖ

/హైదరాబాద్,నవంబర్21 : సినీనటుడు నాగార్జున వేసిన పరువు నష్టం దావాపై నాంపల్లి కోర్టులో వాదనలు జరిగా యి. మంత్రి కొండా సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్యలపై నాగార్జున దావా వేసిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన కౌంట ర్‌ను కొండా సురేఖ తరపు న్యాయవాది గురుప్రీత్ సింగ్ దాఖలు చేశారు. నాగార్జున తరపు న్యాయవాది అశోక్ రెడ్డి వాదనలు వినిపించారు. ఇప్పటికే నాగార్జున, ఆయన కుటుంబ సభ్యుల వాంగ్మూలాన్ని కోర్టు నమోదు చేసింది. వాదనల సందర్భంగా నాగార్జున తరపు



న్యాయవాది అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. నాగార్జునపై కొండా సురేఖ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారన్నారు. ఆ తర్వాత 'ఎక్స్'లో క్షమాపణ కోరుతూ పోస్ట్ పెట్టారన్నారు. ఎక్స్‌లో మంత్రి కొండా సురేఖ పెట్టిన పోస్టును ఆయన కోర్టు ముందు చదివి వినిపించారు. బాధ్యతాయుతమైన మంత్రి పదవిలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని అశోక్‌రెడ్డి అన్నారు. కచ్చితంగా కొండా సురేఖ క్రిమినల్ చర్యలకు అర్హురాలు అని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యల వల్ల నాగార్జున కుటుంబం మానసికంగా ఎంతో కుంగిపోయిందని చెప్పారు. తాజాగా ఈ పిటిషన్ కి మంత్రి కొండా సురేఖ కౌంటర్ వేసింది. కౌంటర్ ఇస్తూ కొండా మంత్రి సురేఖ నాంపల్లి స్పెషల్ కోర్టులో కౌంటర్ దాఖలు చేశారు. దీంతో ఈరోజు కోర్టు ఆమె లాయర్ గురుమిత్ సింగ్ వాదనలు విననున్నారు. నాగార్జున, నాగ చైతన్య మాట్లాడి సమంతను కేటీఆర్ దగ్గరికి వెళ్లాలని ఒత్తిడి చేశారు. కేటీఆర్ దగ్గరికి వెళ్ళడానికి సమంత ఒప్పుకోలేదు. కేటీఆర్ దగ్గరకి వెళ్ళకపోతే మా ఇంట్లో ఉంటే ఉండు.. లేకపోతే వెళ్ళిపో అన్నారు. అది భరించలేకనే సమంత విడాకులు తీసుకుంది' అంటూ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.

# సంపాదకీయం

## ఎగ్జిట్ పోల్స్ ఫలితాల పట్ల ప్రజల్లో పెరుగుతోన్నఅనాసక్తత

దేశంలోనే కాదు ఎక్కడ ఎన్నికలు జరిగినా సర్వే సంస్థల ద్వారా ప్రజాభిప్రాయంపై ముందే ఒక అంచనా వస్తుంది. అయితే గత కొన్నేళ్లుగా ఈ సర్వే అంచనాలు తలకిందులవుతున్నాయి. వాటిలో ఖచ్చితత్వం లోపించింది. దాంతో ప్రజలు సర్వే ఫలితాల పట్ల ఆసక్తిని కోల్పోతున్నారు. ఇటీవల ముగిసిన అమెరికా అధ్యక్ష ఎన్నికలతో పాటు .. మన దేశంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలు.. ఇటీవలి హర్యానా, జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు అందుకు తాజా ఉదాహరణలు. అమెరికా అధ్యక్ష ఎన్నికలలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్, డెమాక్రాటిక్ పార్టీ అభ్యర్థి కమలా హ్యారిస్ మధ్య హోరా హోరీ తప్పదని దాదపు అన్ని సర్వేలు చెప్పాయి. కానీ ఫలితం అందుకు భిన్నంగా వచ్చిం ది. ట్రంప్ బంపర్ మెజార్టీతో గెలిచారు. అలాగే, ఈ ఏడాది జరిగిన మన దేశ సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ గెలుపు నల్లేరు మీద నడక అన్నారు. గత రెండు ఎన్నికల్లో కంటే ఈ సారి ఇంకా ఎక్కువ సీట్లు వస్తాయని దాదాపు అన్ని సర్వేలు, ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. చివరకు ఏమి జరిగిందో తెలుసు. ఏపీ ఎన్నికల్లో కూడా అన్ని అంచనాలు తప్పి టీడీపీ దాని మిత్రపక్షాలు కనివిని ఎరుగని గెలుపును సొంతం చేసుకున్నాయి. అలాగే అత్యంత తాజాగా హర్యానా అసెంబ్లీ ఎన్నికలలో కాం గ్రెస్ విజయం తథ్యమని దాదాపు అన్ని సర్వే సంస్థలు ముక్తకంఠంతో ఘోషించాయి. చివరకు ఏమి జరిగింది? బీజేపీ అఖండ విజయం సాధించింది. సాధారణ సర్వేలు లెక్కతప్పితే అనుకోవచ్చు ..కానీ ఎన్నికలు ముగిసిన వెంటనే జరిపే ఎగ్జిట్ పోల్స్ లెక్కలు కూడా ఘోరంగా తప్పుతున్నాయి. అందువల్ల ప్రజలు మునపటిలా ఇప్పుడు ఎగ్జిట్ పోల్ ఫలితాల పట్ల ఆసక్తి ప్రదర్శించటం లేదు. తాజాగా వెల్లడైన మహారాష్ట్ర, ఝార్ఖండ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ పట్లను ఎవరూ పెద్దగా పట్టించుకోవట్లేదు. ఇటు రాజకీయ నేతలు, అటు ప్రజల్లో కూడా దీనిపై పెద్ద చర్చ లేదు. చర్చలు కేవలం మీడియా సంస్థలకే పరిమితమయ్యాయి. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ ఎగ్జిట్ పోల్స్ పై టీవీ డిబేట్లకు దూరంగా ఉంది. కాగా, మహారాష్ట్రలో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశముందని ఎక్కువ సర్వేలు అంచనా వేశాయి. 288 స్థానాలు కలిగిన మహారాష్ట్ర అసెంబ్లీలో కనీస మెజార్టీ సాధించాలంటే 145 సీట్లు గెలవాలి. బీజేపీ నేతృత్వంలోని కూటమి 150 నుంచి 170 స్థానాలు గెలుచుకునే అవకాశముందని మాట్రిజ్ సర్వే అంచనా వేసింది. కాంగ్రెస్ కూటమి 110 నుంచి130 స్థానాలు సాధించవచ్చని అంచనా వేసింది. ఇతరులు 8 - 10 సీట్లు గెలుచుకోవచ్చని తెలిపింది. పీపుల్స్ పల్స్ అంచనా ప్రకారం, మహాయుతి 182 స్థానాల్లోనూ, మహా వికాస్ అఘాడీ 97 స్థానాల్లోనూ గెలిచే అవకాశముంది. బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి 152 - 160 స్థానాలను సాధించే అవకాశముందని, కాంగ్రెస్ నేతృత్వంలోని మహా వికాస్ అఘాడీ 130 - 138 స్థానాల్లో గెలిచే అవకాశముందని చాణక్య స్టాటజీస్ అంచనా వేసింది. మహాయుతి 137- 157 సీట్లు, మహా వికాస్ అఘాడీ 126-146 స్థానాలు గెలుచుకునే అవకాశముందని పీ? మార్క్ సర్వే పేర్కొంది. లోక్‌షాహి-మరాఠి-రుద్ర సర్వే అంచనాల ప్రకారం, మహాయుతి 128 - 142 స్థానాల్లో, ఎంవీఏ 125 ? 140 సీట్లలో గెలుపొందే అవకాశముంది. టైమ్స్ నౌ-జేవీసీ అంచనా ప్రకారం, మహాయుతి 150-167 సీట్లు, ఎంవీఏ 107- 125 స్థానాలు, ఇతరులు 13 నుంచి 14 సీట్లు గెలుచుకునే అవకాశముంది. ఇక, ఝార్ఖండ్‌లోని 81 అసెంబ్లీ స్థానాలకు రెండు విడతల్లో పోలింగ్ జరిగింది. ఝార్ఖండ్‌లో దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్ సర్వేలూ.. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తుందన్న అంచనాలను వెలువరించాయి. ఎన్డీఏకు 42-47 సీట్లు రావొచ్చని మాట్రిజ్ సర్వే అంచనా వేసింది. జేఎంఎం నేతృత్వంలోని ఆల్ ఇండియా కూటమికి 25-0 సీట్లు, ఇతరులకు 1-4సీట్లు వచ్చే అవకాశం ఉందని చెప్పింది. పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్స్ అంచనా ప్రకారం, ఎన్డీఏకు 42-48 సీట్లు, ఇండియా కూటమికి 16-23 సీట్లు వచ్చే అవకాశం ఉంది. ÷ఖటికి భిన్నంగా ఝార్ఖండ్‌లో ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉందని యాక్సిస్ మై ఇండియా అంచనా వేసింది. ఇండియా కూటమి 53 స్థానాలు, ఎన్డీఏ 25 స్థానాలు గెలుచుకోవచ్చని ఈ సర్వే తెలిపింది. ఝార్ఖండ్‌లో ఎన్డీఏ 45 నుంచి 50 సీట్లు సాధించే అవకాశం ఉందని చాణక్య స్టాటజీస్ అంచనా వేసింది. ఇండియా కూటమి 35-38 సీట్లు, ఇతరలు 3-5 సీట్లు గెలుచుకునే అవకాశం ఉందని తెలిపింది. టైమ్స్ నౌ-జేవీసీ సర్వే, ఎన్డీఏ 40-44 స్థానాలతో ముందంజలో ఉంటుందని, ఇండియా కూట మి 30-40 స్థానాలు గెలుచుకునే అవకాశముందని, ఇతరులు ఒక చోట గెలుపొందుతారని అంచనావేసింది. ఈ నెల 23న ఎన్నికల ఫలితాలు వెల్లడవుతాయి. ఈసారైనా ఎగ్జిట్ పోల్స్ అంచనాలు నిజమవుతాయో లేదో చూడాల్సివుంది.

# ప్రజా పాలన విజయోత్సవాలపై కళా ప్రదర్శన

## ఆటపాటలతో అవగాహన సారధి కళాకారులు జక్కపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాలలో సాంస్కృతిక ప్రదర్శన



**(మెదక్ ప్రతినిధి)నవంబర్,21, మెదక్ టుడే న్యూస్:** ప్రజా పాలన జిల్లా కలెక్టర్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా నర్సాపూర్ మండలం,నర్సాపూర్ , జక్కపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాలలో ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలు సారధికళాకారులచే పాటలు పాడటం జరిగింది.గ్రామాలలో ప్రజాపాలన పైన ప్రజలకు అర్థమయ్యే విధంగా ఆటపాటలతో అవగాహన కల్పించారు.ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన సందర్భంగా ఇప్పటివరకు ప్రజలకు చేరువైన మరియు చేరనున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వాటి ఆవశ్యకతను తెలియజేస్తూ వివరించారు.రాష్ట్రంలో ప్రజా పాలన ప్రజా విజయోత్స వాల కార్యక్రమంలో ప్రజాపాలన కళాయాత్రతో పల్లె పల్లె తిరుగుతూ అవగాహన కల్పిస్తున్నారు, పండుగలా జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేస్తూ పథకాల పైన అవగాహన కలిగి ఉండాలనితెలియజేశారు. ఈకార్యక్రమంలో టీంలీడర్ సిద్దులుసాంస్కృతి సారధి తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే క్వాలిటీ డేటా ఎంట్రీ ప్రధాన లక్ష్యంగా 516 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ నగేష్








**(మెదక్ ప్రతినిధి)నవంబర్,21, మెదక్ టుడే న్యూస్:** గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సామాజిక ఆర్థిక, విద్య, రాజకీయ కుల సర్వే డేటా ఎంట్రీ పై సంబంధిత మండల అభివృద్ధి అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈశిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ,సామాజిక ఆర్థిక, విద్య, రాజకీయ కుల సర్వే కంప్యూటర్ ఆపరేటర్లు చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు. చిన్న పొరపాట్లకు కూడా తావివ్వకుండా క్వాలిటీ డేటా ఎంట్రీ ప్రధాన లక్ష్యంగా ప్రణాళిక ప్రకారం డేటా ఎంట్రీ చేయాలని ఆపరేటర్లు చేసిన డేటా ఎంట్రీని ఎన్యుమరేటర్ తప్పనిసరిగా పరిశీలించి ఓకే చేయాలన్నారు. జిల్లాలో సమగ్ర సర్వే నిన్నటి వరకు 86% శాతం పూర్తయిందని తెలిపారు. 516 డేటా ఎంట్రీ ఆపరేటర్లను ఇందుకోసం నియమించినట్లు తెలిపారు, 20 మంది ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు 04 ఎంపీ ఎస్వోలు-19 ఈ డేటా ఎంట్రీ లో పాల్గొంటారని తెలిపారు.
అంతకుముందు సామాజిక ఆర్థిక విద్యా రాజకీయ కుల సర్వే డేటా ఎంట్రీ పై రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన ఈడియం సందీప్ ఆపరేటర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సుదీర్ఘంగా శిక్షణ ఇచ్చారు.డేటా ఎంట్రీ ఆపరేటర్లకు యూజర్ ఐడి పాస్వర్డ్ ఇవ్వడం జరుగుతుందని లాగిన్ అయిన తర్వాత పాస్వర్డ్ చేంజ్ చేసుకోవాలని లైవ్ సర్వర్ ప్రొటెక్షన్ అనే వెబ్సైట్ను ఉపయోగించాలన్నారు. సందీప్ వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ముఖ్య ప్రణాళికాధికారి బద్రీనాథ్, సంబంధిత ఎంపీడీవోలు, కంప్యూటర్ ఆపరేటర్లు, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తరుగు పేరిట దోపిడీ చేస్తున్న రైస్ మిల్ పై చర్య తీసుకోవాలి





328.80 క్వింటాలకు గాను
326 క్వింటాలు చేసిన దృశ్యం



**పాపన్నపేట,నవంబర్,21, మెదక్ టుడే న్యూస్:** తరుగు పేరుతో దోపిడీకి పాల్పడుతున్న రైస్ మిల్ యజమానిపై చర్యలు తీసుకోవాల్సిందిగా పాపన్నపేట మండల పరిధిలోని వివిధ గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు తమ వరి ధాన్యాన్ని లక్ష్మీ నగర్ శివార్లో గల దత్త సాయి రైస్ మిల్ కు తీసుకెళ్తే తరుగుపేరిట దోపిడీ చేస్తున్నాడని వారు ఆరోపించారు. తాము ప్రతి సంచికి 42 కిలోల 200 గ్రాముల చొప్పున పంపినప్పటికీ తరుగు పేరిట దోపిడీ చేస్తున్నాడని వారు పేర్కొన్నారు. నార్సింగ్ గ్రామని కిచెందిన నర్సింలు అనే రైతుతమ వద్ద రెండు క్వింటాళ్ల 70 కిలోలు తరుగు తీశాడని ఆరోపించారు, తమ వద్ద ఒక క్వింటాల్ 70 కిలోల తరుగు తీసాడని నార్సింగి గ్రామానికి చెందిన దశరథ్ అనే అనే రైతు ఆరోపించాడు. ఈ రైస్ మిల్ యాజమాన్యం రైతుల వద్ద తగు పేరిట పెద్ద ఎత్తున దోపిడీ చేస్తున్నారని వారు ఆరోపించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

## - మెదక్ ఆర్డీవో రమాదేవి



**పాపన్నపేట, నవంబర్,21, మెదక్ టుడే న్యూస్:**
మెదక్ ఆర్డీవో రమాదేవి పాపన్నపేట తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం తనిఖీ చేశారు.పలు రికార్డులు పరిశీలించారు.అనంతరం పాపన్నపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.త్వరగా ఈ ప్రక్రియ పూర్తయ్యే విధంగా పనులు చేయాలని అధికారులను,నిర్వాహకులను ఆమె ఆదేశించారు.ఇందులో భాగంగా ఎమ్మార్వో సతీష్ కుమార్, ఆర్ ఐ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



# పోలీస్ ఉద్యోగం అంటే టెస్ట్ క్రికెట్ మ్యాచ్ లాంటిది

## పోలీసులు తాగుడుకు దూరంగా ఉండండి
## లంచాలకు మరిగితే అంతే సంగతులు
## ఎప్పుడూ ఫిట్‌గా ఉండేలా చూసుకోవాలి
## పోలీసులకు కీలక సూచనలు చేసిన కమిషనర్ సివి ఆనంద్

**హైదరాబాద్,నవంబర్21:** పోలీసులు తాగుడుకు దూరంగా ఉండాలని సీపీ సీవీ ఆనంద్ విజ్ఞప్తి చేశారు. యువ పోలీసులు ఫిజికల్ ఫిట్‌నెస్‌గా ఉండాలని.. దేనికి ఏ వ్యసనానికి కూడా లొంగకూడదని.. బానిస కాకూడదని తెలిపారు. 'నా 33 ఏళ్ల పోలీస్ సర్వీస్‌లో 75 కేజీల మధ్యలో ఉన్నాను. నేను చాలా ఫిట్‌గా ఉన్నాను. 30 ఏళ్ల క్రితం నా ఐపీఎస్ పాసింగ్ అవుట్ పరేడ్‌లో వేసుకున్న పోలీస్ డ్రెస్ ఇప్పుడు కూడా వేసుకోగలను. మీరు శిక్షణ పొందిన పేట్లబురుజు ఆర్మ్ రిజర్వ్ ఇన్చార్జ్ డీసీపీ దక్షిణామూర్తిని చూడండి ఎంత ఫిట్‌గా ఉన్నారో. ఫిట్‌గా ఉన్న వారిని ఆదర్శంగా తీసుకోండి అని సూచించారు.. పోలీసుల జీతాల విషయంలో ప్రభుత్వం ఎక్కువగా పెంచదు. పోలీసులు అవినీతికి పాల్పడకూడదు. ఐపీఎస్ లాంటి ఉద్యోగంలో కూడా జీతాలు అంతంత మాత్రమే. పోలీస్ శాఖలో మెల్లమెల్లగా జీతాలు పెరుగుతూనే ఉంటాయి. పోలీస్ ఉద్యోగం అంటే టెస్ట్ క్రికెట్ మ్యాచ్ లాంటిది. ఒక పరిస్థితిలో నేను కూడా రాజీనామా చేసి వెళ్ళలనుకున్నా. శిక్షణ తీసుకున్నవారు మీ సేవల ద్వారా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురండి' అంటూ సీపీ ఆనంద్ పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 8,047 మంది పోలీస్ కానిస్టేబుల్స్ శిక్షణ పొందారని.. ఇందులో 4,100 సివిల్, 3,685 మంది ఏఆర్ 2,028 కమ్యూనికేషన్స్, 18 మంది పోలీస్ ట్రాన్స్ పోర్ట్ ఉన్నారని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఇందులో నుంచి హైదరాబాద్ పోలీస్ శాఖకు 1,128 మందిని ట్రైనింగ్ కోసం కేటాయించినట్లు చెప్పారు. ఇప్పుడు 747 మంది దీక్షత్ పాసింగ్ అవుట్ పరేడ్ చేశారన్నారు. 3,081 మంది మహిళల కానిస్టేబుల్స్ పోలీస్ శిక్షణ పొందారన్నారు. 1992లో తాను ఐపీఎస్ శిక్షణ పొందాను పాసింగ్ అవుట్ పరేడ్ జరిగింది. అప్పుడు 80 మంది ట్రైనీ ఐపీఎస్‌లు పాల్గొన్నాం. వర్షం పడుతున్నా పరేడ్ పూర్తి చేశాం' అంటూ ఆనాటి విషయాలను గుర్తుచేశారు సీపీ. శిక్షణ పొంది పోలీస్ శాఖలో 35 ఏళ్లు గడపబోతున్నారని... శిక్షణ పొందిన వారు అకుంటిత దీక్షతో పని చేయాలని సూచించారు. పోలీసులు రాజ్యాంగానికి విధేయత చూపాలన్నారు. పోలీసులు నిజాయితీగా, న్యాయంగా పనిచేయాలని తెలిపారు. ప్రజల మాన, ప్రాణాలు కాపాడడంలో కర్తవ్యం నెరవేర్చాలని స్పష్టం చేశారు. పోలీస్ డ్యూటీ అంటే ఒత్తిడితో కూడుకున్నదని ఆయన తెలిపారు.అలాగే పోలీసులకు సీపీ ముఖ్య సూచన చేశారు. కాగా.. తెలంగాణా పోలీస్ అకాడమీలో కానిస్టేబుల్స్ నాలుగవ పాసింగ్ ఔట్ పరేడ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీజీపీ జితేందర్, పోలీసులు ఉన్నతాధికారులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏఆర్, సివిల్, ఎస్ఏఆర్‌సీపీఎల్, ఐటీ, సీఏఎన్‌పీటీఓ విభాగాలకు చెందిన 8,047 మంది స్టైపెండరీ ట్రైనీ కానిస్టేబుల్స్ శిక్షణ విజయవంతమైంది. ఫిబ్రవరి21, 2024లో స్టైపెండరీ ట్రైనీ కానిస్టేబుల్స్ శిక్షణ మొదలైంది. రాష్ట్రంలో మొత్తం 19 ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌లో శిక్షణ జరిగింది. కానిస్టేబుల్ శిక్షణ పొందిన వారిలో 5709 పురుషులు, 2338 మహిళ అభ్యర్థులు ఉన్నారు. ట్రైనీ కానిస్టేబుల్స్‌కు సమగ్రంగా అన్ని అంశాలపై శిక్షణ పూర్తి అయ్యింది. సివిల్, క్రిమినల్, సైబర్ కేసులు, ఎన్‌డీపీఎస్ యాక్ట్, క్రైమ్, సెల్ఫ్ డిఫెన్స్ ఇలా చాలా అంశాలపై ట్రైనింగ్ జరిగింది. కానిస్టేబుల్స్‌లో గ్రాడ్యుయేషన్ 5470 , పోస్ట్ గ్రాడ్యుయేషన్ 1361 చదివిన వారు ఉన్నారు. ఇందులో టెక్నికల్1755, నాన్ టెక్నికల్ 5505, లా పూర్తి చేసుకున్న వారు 15 మంది ఉన్నారు. నేడు పాసింగ్ ఔట్ పరేడ్ తరువాత తెలంగాణ పౌరుల సేవలో 8,047 మంది కానిస్టేబుల్స్ పాల్గొననున్నారు.

# 23న మళ్లీ అల్పపీడనం.. ఏపీలో వర్షాలకు అవకాశం



**అమరావతి :** ఈనెల 23న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోడియాతెలిపారు. అల్పపీడనం రెండురోజుల్లో వాయుగుండంగా మారే అవకాశముందని తెలిపారు. ఫలితంగా అల్పపీడన ప్రభావంతో తమిళనాడు, కేరళలో విస్తారంగా, దక్షిణ కోస్తా, రాయలసీమలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వివరించారు. వర్షాల కారణంగా వ్యవసాయ పనుల్లో రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విప్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు.


# కొడంగల్ రైతులను మెప్పించలేని రేవంత్.. రాష్ట్ర ప్రజలను ఎలా మెప్పిస్తాడు..? నిలదీసిన సత్యవతి రాథోడ్



**మహబూబాబాద్ :** రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లోని లగచర్లలో గిరిజన కుటుంబాలపై ప్రభుత్వం చేయించిన దాడి రాహుల్ గాంధీకి కనిపించడం లేదా అని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి కట్టే కప్పానికి రాహుల్‌గాంధీ నోరు తెరవడం లేదన్నారు. గురువారం మానుకోట పట్టణంలోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. లగచర్లలో 300 కుటుంబాలపై అర్ధరాత్రి కరెంటు తీసేసి, పిల్లలు మహిళలు అని చూడకుండా విచక్షణారహితంగా ప్రవర్తించి పోలీసులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తే దానిపై రాహుల్ గాంధీ ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. లగచర్లలో గిరిజన రైతులపై జరిగిన దాడిని దేశ రాజధాని ఢిల్లీలో వివరించినా ఇప్పటివరకు ఈ ఘటనపై రాహుల్ గాంధీ నోరు మెదపకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుత న్నాయన్నారు.గురువారం పట్టణంలో నిర్వహించే మహాధర్నా కార్యక్రమానికి శాంతి భద్రతల పేరుతో పోలీసులు అనుమతి నిరాకరించారన్నారు. కేటీఆర్ పర్యటనను అడ్డుకుంటామని, అతనిపై రాళ్ల దాడి చేస్తామని జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ గిరిజన ప్రజాప్రతినిధులు మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి బహిరంగంగా ప్రెస్ మీట్ పెట్టి చెప్పినా పోలీసులు వారిపై ఎందుకు కేసు నమోదు చేయలేదన్నారు. వెంటనే కాంగ్రెస్ చెందిన ముగ్గురు ప్రజాప్రతినిధులపై సుమోటో కేసు నమోదు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కొడంగల్ నుంచి రేవంత్ రెడ్డి పతనం ప్రారంభమైందని తెలిపారు. రానున్న రోజుల్లో లగచర్ల ఘటనను జాతీయ స్థాయిలో తీసుకెళ్లి ఉద్యమిస్తామని తెలిపారు. త్వరలోనే హైకోర్టు అనుమతితో పెద్ద ఎత్తున భారీ ధర్నా నిర్వహిస్తామని సత్యవతి రాథోడ్ తెలిపారు.

# అదానీపై యూఎస్ కేసు ఎఫెక్ట్.. రూ.5.27 లక్షల కోట్లు మదుపర్ల సంపద ఆవిరి..!

**హైదరాబాద్ :**అదానీ గ్రూప్ స్టాక్స్ పతనం ప్రభావంతో గురువారం దేశీయ స్టాక్ మార్కెట్లలో మదుపర్లు రూ.5.27 లక్షల కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ కోల్పోయారు. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 422.59 పాయింట్లు (0.54 శాతం) కోల్పోయి 77,155.79 పాయింట్ల వద్ద ముగిసింది. అంతర్గత ట్రేడింగ్‌లో బీఎస్ఈ సెన్సెక్స్ 775.65 పాయింట్లు నష్టపోయి 76,802.73 పాయింట్ల కనిష్టానికి చేరుకున్నది. ఫలితంగా బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.5,27,767.57 కోట్లు నష్టపోయి రూ.4,25,38,908.01 (5.04 లక్షల కోట్ల డాలర్లు) కోట్లకు పడిపోయింది.సౌర విద్యుత్ ప్రాజెక్టులను ఆమోదించేందుకు వివిధ రాష్ట్ర ప్రభుత్వాల అధికారులకు సుమారు రూ.2200 కోట్ల ముడుపులు ఇచ్చారని యూఎస్ న్యూయార్క్ కోర్టులో గౌతం అదానీపై కేసు నమోదు కావడంతో అదానీ పోర్ట్స్ షేర్ 13.53 శాతం నష్టపోయింది. అదానీ ఎంటర్ ప్రైజెస్, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్, అదానీ పోర్ట్స్, అదానీ గ్రీన్ ఎనర్జీ భారీగా పతనం అయ్యాయి. వీటితోపాటు ఎన్టీపీసీ, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్బీఐ), ఐటీసీ, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్ సర్వ్ భారీగా నష్టపోయాయి. మరోవైపు పవర్ గ్రిడ్, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, కోటక్ మహీంద్రా బ్యాంకు లాభ పడ్డాయి. ఇదిలా ఉంటే విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు మంగళవారం రూ.3,411.73 కోట్ల విలువైన షేర్లు విక్రయించడం కూడా ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలహీన పరిచింది.బీఎస్ఈ స్మాల్ క్యాప్ -100 0.67 శాతం, బీఎస్ఈ మిడ్ క్యాప్-100 0.37 శాతం నష్టపోయాయి. ఇక బీఎస్ఈ సర్వీసెస్ 4.14 శాతం, యుటిలిటీస్ 3.16 శాతం, కమొడిటీస్ 1.55 శాతం, ఆయిల్ అండ్ గ్యాస్ 1.45 శాతం, విద్యుత్ 1.34 శాతం, ఆటో 0.91 శాతం నష్టపోయాయి. మరోవైపు ఐటీ, రియాల్టీ, టెక్ ఇండెక్సులు లాభ పడ్డాయి. బీఎస్ఈలో 2,736 స్టాక్స్ నష్టపోగా, 1237 స్టాక్స్ లాభాలతో ముగిశాయి. మరో 92 స్టాక్స్ యధాతథంగా కొనసాగాయి.



# రోడ్డెక్కిన కాంగ్రెస్ శ్రేణులు.. వలస నేతలకు పదవులు ఇవ్వడంపై ఆగ్రహం



**నస్రుల్లాబాద్ :** దశాబ్దాలుగా జెండా మోసిన వారిని కాదని వలస వచ్చిన వారికి పదవులు కట్టబెట్టడంపై కాంగ్రెస్ నేతలు రోడ్డెక్కారు. పార్టీ నాయకత్వ తీరును నిరసిస్తూ కామారెడ్డి జిల్లా బీర్కూర్‌లో గురువారం ధర్నాకు దిగారు. బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలాల పరిధిలో సీనియర్ కార్యకర్తలు ఉన్నా.. ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన దుర్గం శ్యామలకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని కట్టబెట్టడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.దశాబ్దాలుగా పార్టీ కోసం పని చేస్తున్న వారిని కాదని ఇటీవల కాంగ్రెస్‌లోకి వచ్చిన పోచారం శ్రీనివాసరెడ్డి అనుచరులకు పదవులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. తమ ఆవేదనను పార్టీ పెద్దలు గుర్తించకపోతే హైదరాబాద్‌లోని గాంధీభవన్ ఎదుట నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. బీర్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌ను తొలగించి.. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్ ప్రతిపాదించిన ఒరిజినల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణలో ఏసీబీ దూకుడు.. 21 రోజుల్లో 12 కేసులు.. అవినీతి అధికారులకు చెమటలు!

**హైదరాబాద్ :** తెలంగాణలో ఏసీబీ దూకుడు మీద ఉంది. అవినీతి అధికారులకు చెమటలు పట్టిస్తోంది. వరుసగా కేసులు నమోదు చేస్తూ.. అవినీతి అధికారుల ఆటకట్టిస్తోంది. అయినా.. అధికారులు మాత్రం మారడం లేదు. లంచాలకు మరిగి పేదల రక్తం పీలుస్తున్నారు. దీంతో బాధితులు ఏసీబీని ఆశ్రయిస్తున్నారు.ఏసీబీకి చిక్కిన వర్ని ఎస్సైఏసీబీ.. ఈ మాట వింటే అవినీతి అధికారులు వణికిపోతున్నారు. ఏసీబీ అంత దూకుడు మీద ఉంది. కేవలం 21 రోజుల్లో 12 కేసులు నమోదు చేసి ఏసీబీ అధికారులు రికార్డ్ సృష్టించారు. బాధితులకు అండగా నిలుస్తున్నారు. తాజాగా.. తెలంగాణలో ఇద్దరు అవినీతి అధికారులను పట్టుకున్నట్టు ఏసీబీ వెల్లడించింది.21 రోజుల్లో 12..21.11.2024న సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఆత్మకూరు పంచాయతీ కార్యదర్శి పి.సచిన్ కుమార్‌ను ఏసీబీ పట్టుకుంది. ఇంటి నంబర్ కోసం లంచం డిమాండ్ చేయగా.. బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. రూ.15 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.21.11.2024న మహబూబాబాద్ జిల్లా సర్వే, భూ దస్తవేజుల కార్యాలయంలో పనిచేసే సీనియర్ డ్రాఫ్ట్ మెన్ కళంగి జ్యోతి క్షేమ బాయిని ఏసీబీ పట్టుకుంది. భూమికి సంబంధించి టిప్పన్ రికార్డును ఇవ్వడానికి లంచం డిమాండ్ చేసింది. రూ.20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కింది.20.11.2024న హైదరాబాద్‌లోని మలక్‌పేటలో స్టేట్ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్‌లు (మహబూబ్ బాషా, సోమశేఖర్)ను ఏసీబీ పట్టుకుంది. బ్యాంక్ అకౌంట్‌ను అన్‌ఫ్రీజ్ చేయడానికి లెటర్ ఇచ్చేందుకు లక్ష రూపాయలు డిమాండ్




చేశారు. బాధితుడు రూ.50 వేలు ఇస్తుండగా ఏసీబీ పట్టుకుంది.20.11.2024న హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో జీహెచ్ఎంసీ శానిటరీ ఉద్యోగులు ఎండీ సలీం ఖాన్, జి.గణేష్‌ను ఏసీబీ పట్టుకుంది. కాఫీ దుకాణంపై పన్ను విధించకుండా ఉండేందుకు వీరు రూ.60 వేలు డిమాండ్ చేశారు. బాధితుడు రూ.25 వేలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.19.11.2024న పెద్దపల్లి జిల్లా అంతరగాం మండల తహసీల్దార్ వి.రమేష్ ఏసీబీకి చిక్కారు. పోలీసులు పట్టుకున్న ట్రాక్టర్‌ను విడుదల చేయడానికి లంచం డిమాండ్ చేశారు. రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ ద్వారా రూ.12 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఎంట్రీ ఇచ్చారు. వారిని చూసి డబ్బులు బయటకు విసిరేసి పారిపోయాడు. అతన్ని పట్టుకున్నారు. గతంలో కూడా రమేష్‌ను ఏసీబీ పట్టుకుంది.18.11.2024న గద్వాల జిల్లా ఇటిక్యాల మండలంలో పంచాయతీ రాజ్ ఇంజనీర్ పాండురంగారావును ఏసీబీ పట్టుకుంది. రూ. 50 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.14.11.2024న కామారెడ్డి జిల్లా లోని లింగంపేటలో ఎస్సై పి.అరుణ్, స్టేషన్ రైటర్ రామస్వామిని ఏసీబీ పట్టుకుంది. రూ.10 వేలు లంచం తీసుకుంటూ వీరు ఏసీబీకి చిక్కారు.13.11.2024న నిర్మల్ పురపాలక కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎంఏ షకీర్ ఖాన్ రూ. 15 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కాడు.08.11.2024న నిజామాబాద్ జిల్లా వర్ణి ఎస్సై బి. కృష్ణ కుమార్ ఏసీబీకి చిక్కాడు. బాధితుడి నుంచి రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ పట్టుకుంది.

07.11.2024న మహబూబ్‌నగర్ జిల్లా విద్యాధికారి ఆటి రవీందర్‌ను ఏసీబీ పట్టుకుంది. పదోన్నతికి సంబంధించి రూ. 50 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.05.11.2024న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి పుల్లయ్యను ఏసీబీ పట్టుకుంది. విద్యుత్తు మీటర్ కోసం ఎన్వోసీ ఇవ్వడానికి పుల్లయ్య లంచం డిమాండ్ చేశారు.

02.11.2024న ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల తహశీల్దార్, జండాగూడెం, పోచంలొద్ది గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం.శేఖర్‌లను ఏసీబీ పట్టుకుంది. సీసీ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన చెక్కును ఇవ్వడానికి రూ.12 వేలు లంచం డిమాండ్ చేశారు. లంచం డబ్బులు తీసుకుంటుండగా.. ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

# హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకుంటున్నారా.. అయితే ఈ 9 విషయాలు మీ కోసమే!

**హైదరాబాద్ :**కరోనా తర్వాత.. ప్రజల్లో భయం పెరిగింది. ఎప్పుడు ఏ మహమ్మారి పంజా విసురుతుందోనన్న ఆందోళన ఉంది. మరోవైపు విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. ప్రమాదాలు ఘోరంగా జరుగుతున్నాయి. ఏ చిన్న చికిత్స కోసం ఆస్పత్రులకు వెళ్లినా.. వేలు, లక్షల్లో బిల్లులు వస్తున్నాయి. దీంతో చాలామంది హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలను ఆశ్రయిస్తున్నారు. ఇదే అవకాశంగా కొన్ని కంపెనీల ఏజెంట్లు మాయ మాటలు చెప్పి ప్రజలతో పాలసీ కట్టించి మోసాలు చేస్తున్నారు. అందుకే అన్ని వివరాలు తెలుసుకొని పాలసీ తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. పాలసీ విషయంలో పాటించాల్సిన 9 జాగ్రత్తలు ఇలా ఉన్నాయి.1.ఏ కంపెనీ నుంచి పాలసీ తీసుకున్నా.. అన్ని వివరాలు పూర్తిగా తెలుసుకోవాలి. ముఖ్యంగా మన ప్రాంతంలో ఏయే ఆస్పత్రులతో ఆ కంపెనీ టయప్ అయ్యిందో తెలుసుకోవాలి.

2.కొన్ని కంపెనీలు కోపే.. (పేషెంట్, కంపెనీ) డబ్బులు చెల్లించే పాలసీలు ఇస్తున్నాయి. వీటి గురించి పూర్తిగా తెలుసుకున్నాకే పాలసీ తీసుకోవాలి. 90-10 నిష్పత్తిలో



చెల్లించే పాలసీ తీసుకుంటే మంచిదని నిపుణులు చెబుతున్నారు.3.పాలసీ తీసుకున్న తర్వాత కంపెనీ వారు ఇచ్చే కార్డును జాగ్రత్తగా పరిశీలించి తీసుకోవాలి. ఆధార్, రేషన్ కార్డులో ఉన్న కచ్చితమైన వివరాలు ఇచ్చి పాలసీ తీసుకోవాలి. వీటి ఆధారంగానే పాలసీ కార్డు ఇస్తారు.4.ఆస్పత్రులకు వెళ్లినప్పుడు ఈ పాలసీ కార్డు కీలకంగా ఉంటుంది. ఆస్పత్రుల్లో సిబ్బంది క్యాష్ లెస్, కార్డా అని అడిగితే.. కార్డు ద్వారా వివరాలు నమోదు చేయించుకోవడం మంచిది.5 .ఆత్మహత్యాయత్నాలకు సంబంధించిన చికిత్సలకు ఏ కంపెనీ పాలసీ వర్తించదు. ఎవరైనా వర్తిస్తుంది అని చెబితే.. మీరు మోసపోయినట్టు.6.హెయిర్ ప్లాంటేషన్, దంత సంబంధిత చికిత్స, కాస్మోటిక్ సర్జరీ, మెటర్నిటీ చికిత్సకు కంపెనీలు డబ్బులు చెల్లించవు. ఒకవేళ గర్భం దాల్చక ముందే పాలసీ తీసుకుంటే.. మెటర్నిటీ చికిత్సకు వర్తిస్తుంది.7.చికిత్స కోసం ఆస్పత్రికి వెళ్లే ముందు ముఖ్యమైన విషయం గుర్తుంచుకోవాలి. మద్యం సేవించే అలవాటు ఉన్నవారు ఆస్పత్రికి వెళ్లేముందు మద్యం తాగొద్దు. రక్త పరీక్షలో 0.5 శాతం కంటే ఎక్కువ ఆల్కహాల్ పర్సంటేజీ వస్తే.. పాలసీ వర్తించదు.8.హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకోవాలి అనుకునేవారు.. వ్యక్తిగత పాలసీ తీసుకోవడం కంటే.. ఫ్యామిలీ పాలసీ తీసుకోవడం బెటర్ అని నిపుణులు చెబుతున్నారు.9.హెల్త్ పాలసీ తీసుకున్నవారికి ఆసుపత్రుల్లో ఎలాంటి సమస్య వచ్చినా.. సంబంధిత కంపెనీకి ఆన్‌లైన్ ద్వారా గానీ, ఏజెంట్ ద్వారా చేయవచ్చు.

# తెలంగాణ గ్రూప్-2 అభ్యర్థులకు అలర్ట్.. పరీక్షల షెడ్యూల్? విడుదల.. ముఖ్య తేదీలు ఇవే




**హైదరాబాద్ :**గ్రూప్-2 పరీక్షల షెడ్యూల్‌ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసింది. 2024, డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహిస్తామని వెల్లడించింది. హాల్ టికెట్లను డిసెంబర్ 9వ తేదీ నుంచి అందుబాటులో ఉంచుతామని.. టీజీపీఎస్సీ అధికారిక వెబ్ సైట్ నుంచి హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవాలని అభ్యర్థులకు సూచించింది.డిసెంబర్ 15, 16వ తేదీల్లో రోజు రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహిస్తామని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ స్పష్టం చేసింది. దీనికి సంబంధించిన హాల్ టికెట్ డౌన్ లోడ్ సమయంలో సమస్యలు తలెత్తితే సంబంధింత అధికారులను సంప్రదించాలని సూచిం చింది. ఆగస్ట్ నెలలోనే గ్రూప్-2 పరీక్షలు జరగాల్సి ఉంది. అయితే.. అదే సమయంలో డీఎస్సీ ఎగ్జామ్స్ ఉండటంతో.. గ్రూ ప్-2 పరీక్షను వాయిదా వేయాలని అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు. సానూకూలంగా స్పందించిన ప్రభుత్వం.. పరీక్షలను పోస్ట్?పోన్ చేసింది. మొత్తం 783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి టీజీపీఎస్సీ నోటీఫికేషన్ విడుదల చేసింది. గ్రూప్-2 పరీక్షకు మొత్తం 5.57 లక్షల మంది అభ్యర్థులు అప్లై చేసుకున్నారు.పరీక్షలు ఇలా..డిసెంబర్ 15న ఉదయం 10 నుంచి 12:30 వరకు పేపర్-1డిసెంబర్ 15న మధ్యాహ్నం 3 నుంచి 5:30 వరకు పేపర్-2డిసెంబర్ 16న ఉదయం 10 నుంచి 12:30 వరకు పేపర్-3డిసెంబర్ 16న మధ్యాహ్నం 3 నుంచి 5:30 వరకు పేపర్-4మొత్తం 783 పోస్టులతో టీఎస్‌పీఎస్సీ గతేడాది గ్రూప్ 2 ఉద్యోగ ప్రకటన జారీ చేసింది. 2023 జనవరి 18 నుంచి ఫిబ్రవరి 16వరకు దరఖాస్తులు స్వీకరించింది. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. తొలుత గతేడాది ఆగస్టు 29, 30న గ్రూప్-2 పరీక్ష నిర్వహిస్తామని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. వరుసగా గ్రూప్-1, 4 పరీక్షలు, గురుకుల నియామక పరీక్షలతో పూర్తిస్థాయిలో సన్నద్ధమయ్యేందుకు సమయం లేనందున గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేయాలని అభ్యర్థులు పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు.

# కొని 40 రోజులు కాలేదు.. అప్పుడే పేలిన ఎలక్ట్రిక్ బైక్.. డిక్కీలో 2 లక్షలు!

**హైదరాబాద్ :**జగిత్యాల జిల్లాలో ఎలక్ట్రిక్ బైక్ పేలింది. జగిత్యాల రూరల్ మండలం బాలపెల్లి గ్రామంలో బైక్‌కు ఛార్జింగ్ పెడుతుండగా.. ఈ ఘటన జరిగింది. 30 శాతం ఉన్నా.. ఛార్జింగ్ పెట్టామని బాధితులు చెబుతున్నారు. ఛార్జింగ్ పెట్టిన కేవలం ఐదు నిమిషాలలోనే బైక్ పేలిపోయింది. కొనుగోలు చేసి 40 రోజులు కాకముందే బైక్ పేలడంపై బాధితుడు బెతి తిరుపతి రెడ్డి, కుటుంబ సభ్యుల ఆందోళన వ్యక్తం చేశారు. బైక్ డిక్కీలోనే వరి ధాన్యం డబ్బులు సుమారు రూ.1.90 లక్షలు ఉన్నట్టు బాధితుడు తిరుపతి రెడ్డి వాపోయారు.

తెలంగాణ ప్రజలు ఈవీ వాహనాలను వినియోగించాలని.. మంత్రి పొన్నం ప్రభాకర్ ఇటీవల విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో తీవ్ర



కాలుష్యంతో పాఠశాలలు బంద్ చేసే పరిస్థితి ఏర్పడిందని.. హైదరాబాద్, తెలంగాణలో అలాంటి పరిస్థితి రావద్దని ఈవీ పాలసీ తెచ్చామని మంత్రి వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాలను విస్తృతంగా వాడేలా ఈ పాలసీ ఉందన్నారు. ఈవీ వాహనాలపై రోడ్డు టాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజు నుంచి 100 శాతం మినహాయింపు ఇస్తున్నామని మంత్రి వెల్లడించారు.'తెలంగాణలో రవాణా శాఖ పరంగా మార్పులు చేర్పులు తీసుకొచ్చి.. ప్రజల్లో చైతన్యం తెచ్చే కార్యక్రమాలు చేపడుతున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దుతాం. ఢిల్లీ మాదిరిగా హైదరాబాద్‌లో కాలుష్యం రాకుండా ఉండేందుకు ఈవీ పాలసీ తీసుకొచ్చాం. గతంలో 2020- 2030 ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీ తీసుకొచ్చారు. జీవో నెంబర్ 41 ద్వారా 2026 డిసెంబర్ 31 వరకు ఉంటుంది.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..